# గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

**అక్కన్నపేట, ఏప్రిల్ 17(ఆంధ్రప్రభ) :** హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని గండిపల్లి గౌరవెల్లి, ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముందు చూపుతో గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టు పనులకు పునాదిరాళ్లు వేయడం జరిగిందని నాటి నుండి నేటి వరకు గత పాలకులు ప్రాజెక్టు పనులకు పూర్తి చేసిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకొని ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించే బాధ్యత తమదేనని ప్రజలను మోసం చేశారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. ఇదే తరహాలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు సాగునీరు అందిస్తామని అధికారంలోకి వచ్చిన హుస్నాబాద్ శాసన సభ్యులు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నేటికీ నెరవేరలేదని మండిపడ్డారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాదును సస్యశ్యామలు చేస్తామని పాలకులు ప్రజలను మోసం చేయడం అలవాటుగా మారిందని ఘాటుగా విమర్శించారు. పారాషూట్ నాయకులతో హుస్నాబాద్ ను పట్టించుకోవడంలేదని చురక అంటించారు. ఇటీవల గౌరవెల్లి ప్రాజెక్టు పనుల కొరకు 400 కోట్లు మంజూరయ్యాయని కాగితాలు చూపించడం తప్ప పని జరిగిన పాపాన పోలేదన్నారు. ఉత్తమాటలు చెప్పి ప్రజలను మోసం చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత మర్చిపోయారా ప్రజలకు సమాధానం చెప్పాలంటూ సూటిగా ప్రశ్నించారు. భూ నిర్వాసితుల సమస్యలు నేటికీ పరిష్కరించడం లేదన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హుస్నాబాద్ అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉంటే మాట ఇచ్చిన ప్రకారం గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టు పనులను చేపట్టకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి ఎమ్మార్వో ఆఫీస్ కు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ కర్ణ కంటి నరేష్, చెరుకు సంపత్, మోహన్ నాయక్, తిరుపతి నాయక్, స్వరూప, కవిత, స్వప్న, శ్రీనివాస్, రైనా నాయక్, లింగాల ప్రసాద్, చింతల లింగారెడ్డి, పాల్గొన్నారు.



బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

• కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మహాదేవుని శ్రీనివాస్

**కొమురవెల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) :** కొమురవెల్లి మండలం గౌరాయపల్లి గ్రామంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు కోమురవెల్లి మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కొమురవెల్లి మండలంలో గౌరాపల్లి గ్రామానికి చెందిన నర్ర రాములమ్మ రూ.60,000లు, ఇంద్రపురి చంద్రశేఖర్ రూ.45000లు, బొచ్చు కల్పన రూ.34000లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ 2కొయ్యడ రాజమణి శ్రీనివాస్ గౌడ్, కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్త లింగపల్లి శ్రీనివాస్, కొమురవెల్లి తాజా మాజీ ఎంపీటీసీ1 లింగంపల్లి కవిత కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎండి రేష్మ, మండల కిసాన్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, కొమురవెల్లి మండల్ ఉపాధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల సోషల్ మీడియా చింతల రమేష్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు మాట్లా మురళి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవాలయ అర్చక ఉద్యోగ

# జేఏసీ తెలుగు డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) :** సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయ అతిథి గృహంలో దేవాలయ అర్చక ఉద్యోగులు వేద విద్యార్థులతో కలిసి తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ తెలుగు డైరీని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ.. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ దేవాలయ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తూ వాటి అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ వారి ఆధ్యాత్మిక భావనను తెలియజేశారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్చక సంక్షేమ బోర్డులో ఉన్నటువంటి నిధులతో అర్చక, ఉద్యోగ పిల్లల భవిష్యత్తు కొరకు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. అదేవిధంగా మే 15 నుండి మన రాష్ట్రంలో జరిగే పుష్కరాలకు శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయ ప్రాంతంలో జరిగే సరస్వతి పుష్కరాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ ధర్మాదాయ శాఖ ప్రతిష్టాత్మక తీసుకొని నిధులు కేటాయించడం జరిగింది. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారని ఈ సందర్భంగా ఉపేంద్ర శర్మ తెలిపారు. మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పుష్కరాలకు మన తెలంగాణ ప్రజలు మన హిందూ భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తరించాలన్నారు. ఈ సందర్భంగా గంగు ఉపేంద్ర శర్మ కోరారు. దేవాలయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్, నిత్యం సమీక్షసమావేశాలు నిర్వహిస్తూ ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగరాజ్‌లో జరిగిన మహా కుంభమేళా తరహాలో ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది అని ఉపేంద్ర శర్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఉప ప్రధాన అర్చకులు మహాదేవుని సాంబయ్య, వేద పండితులు మధుసూదన్ శర్మ శబరిసన్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ముఖ్య అర్చకులు పి. మల్లికార్జున్ మనోహర్, అర్చకులు శివ ప్రసాద్, రేవన సిద్దేశ్వర్, సూర్య కుమార్, వినయ్ కుమార్, రవి కుమార్, కొమురవెల్లి వీరశైవ ఆగమ పాఠశాల అధ్యాపకులు వీరేశలింగం, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా

# చూసేది సెంటర్ నిర్వాహకులదే



కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న చైర్మన్ మహిపాల్ రెడ్డి

**నంగునూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) :** కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత సెంటర్ల నిర్వాహకులదేనని చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి అన్నారు. పాలమాకుల సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను మగ్దుంపూర్, అప్పలాయ చెరువు, నర్మెట, వెంకటాపూర్, తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి, వెల్కటూర్ గ్రామాలలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు తొందరపడి దళారులకు వడ్లను అమ్ముకోకూడదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనె అమ్ముకొని మద్దతు ధర క్వింటాలుకు రూ.2,320 పొందాలని తెలిపారు. సెంటర్ నిర్వాహకులు, సంబంధిత అధికారులతో సెంటర్లకు కేటాయించిన మిల్లు యాజమాన్యంతో మాట్లాడుతూ.. కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. ఏఈఓలు, సొసైటీ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సంఘ డైరెక్టర్లు బొల్లు శ్రీశైలం, పాకాల ఎల్లవ్వ, వేల్పుల తిరుపతి, ఒగులం తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు రైతులు హమలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల డబ్బులను

# వెంటనే విడుదల చేయాలి

• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్

**కొమురవెల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) :** కొమురవెల్లి మండలం పోసన్‌పల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఉపాధి హామీ కార్మికుల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు గత మూడు నెలల నుండి డబ్బులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతాన్నారని ఎక్కువ మంది ఎస్సీ, బీసీ, సామాజిక వర్గానికి చెందిన వారే ఈ పనికి పోతున్నారని, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. వెంటనే ఉపాధి హామీ కూలీల డబ్బులు విడుదల చేయాలని ఆయన అన్నారు. పనులు చేసే దగ్గర ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి సదుపాయాలు లేవన్నారు. అదే విధంగా సుమారు మూడు నెలల నుంచి ఉపాధి హామీ కూలీలకు చేసిన పనికి కూలి డబ్బులు రావడం లేదని పనిచేసే ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు కనీసం అక్కడ మంచినీళ్లు పెట్టే వాళ్ళు కూడా లేరన్నారు. ప్రమాదవశాత్తు ఏమైనా దెబ్బ తగిలితే ప్రథమ చికిత్స చేయడానికి ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ లేని వారు ఎండలో పనిచేసే దగ్గర ఎలాంటి ఫాల్తిన్ కవర్ గాని, షేర్ నెట్స్ గాని ఉపయోగించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని, అదేవిధంగా ఒక రోజుకు ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని, పనిచేసే ప్రతి ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డులు ఇవ్వాలని గడ్డపార పట్టి తవ్వే వారికి ఐదు రూపాయలు అదనంగా ఇవ్వాలని గడ్డపార సాన పెట్టడానికి అయ్యే ఖర్చులు గతంలో డబ్బులు ఇచ్చేవారన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు ఎంత డబ్బులు పడుతున్నాయో..? తెలవడం లేదని ఇప్పుడు ప్లే స్లిప్పులు ఇవ్వాలని వెంటనే సంబంధించిన అధికారులు గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట లక్ష్మణ్, పిట్ల కనకయ్య, పుట్ట అశోక్, పుట్ట వంశీ, పుల శివమ్మ, పీట్ల లచవ్వ, లక్ష్మి, బోడబట్ల నగవ్వ, తదితరులు పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న తాడూరి రవీందర్


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28 ఏప్రిల్ 2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942514060 | గారపాటి ఎస్.మానిక |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్